## నవ్వితే నవ్వండి!

- సేకరణ : వాసంతి మాఘవు.

### పందెం!

**రోహిత్**: హల్లో సురేష్! నీవక్కడ ఏమి చేస్తున్నావ్?

**సురేష్**: నీకు తెలుసా? ఈ ప్రపంచం డిశంబరు 12, 2012న అంతమైపోతోంది.

**రోహిత్**: అది నిజం అయ్యే అవకాశం లేదు.

**సురేష్**: చాలామంది జ్యోతిష శాస్త్ర ప్రవీణులు నిర్ధారించారు తెలుసా!

**రోహిత్**: అయితే ఈ పందెం కాసే వాళ్ళతో నీవేం చేస్తున్నావు?

**సురేష్**: అదే! డిశంబరు 12న ప్రపంచం అంతమైపోతుందని పందెం కాసాను.

**రోహిత్**: పందెం ఏమిటి?

**సురేష్**: ప్రపంచం అంతమైపోతే వాళ్ళందరి ఆస్తి నా సొంతం. కాకపోతే, నా ఆస్తి వారి సొంతం.

**రోహిత్**: ☺ ☹ ☺ ☹ **?!@#$**

### రెండవ స్థానం!

**సాజిత్**: శుభాకాంక్షలు సుజిత్. నీవు పరుగు పందెములో రెండవ స్థానము సంపాదించావని విన్నాను.

**సుజిత్**: ధన్యవాదములు. నేనొక తప్పు ఆలోచనవల్ల మొదటి స్థానాన్ని కోల్పోయాను.

**సాజిత్**: అయ్యో! ఏమయ్యింది?

**సుజిత్**: మొదట్లో నేను వెనుకబడి ఉన్నాను. తరువాత వేగాన్ని అందుకుని, నాల్గవ స్థానములో వ్యక్తిని, మూడవ స్థానములో వ్యక్తిని, రెండవ స్థానములో వ్యక్తిని అదిగమించి, మొదటి స్థానములోకి వచ్చాను కదా! అని కాస్త పట్టు సడలించాను.

**సాజిత్**: ☺ ☹ ☺ ☹

### పరుగుపందెంలో మొదటిస్థానము!

**విలేకరి**: అయ్యా! మీరు రికార్డు సృష్టించారు. ఇది ఇప్పట్లో ఎవరూ అధిగమించలేరు. దీనిని సాధించడానికి మీరు ఎలా సాధనచేసారు?

**విలేకరి2**: మీకు ఈ విషయములో స్పూర్తినిచ్చినది ఎవరు?

**విజేత**: టామీ! అతనే నాలో దాగియున్న శక్తిని గుర్తించగలిగేటట్లు చేసాడు.

**విలేకరి 2**: దయచేసి అతనిని పరిచయం చేస్తారా?

**విజేత**: అతనెక్కడ ఉన్నాడో నాకు తెలియదు. కాని అతనిని ఏడవ మరియు గ్రాండ్ వీధుల కూడలిలో కలిసినది మాత్రమే గుర్తుంది.

**విలేకరి1**: అతనిని గురించి కొంచెం వివరించగలరా?

**విజేత**: తప్పకుండా! అతను గోదుమరంగులో ఉండి, నాలుగు కాళ్ళు, ఒక తోక కలిగి, అప్పుడప్పుడు 'భౌ! భౌ!!' అని అరుస్తుంటాడు.

**విలేకరులు**:☺ ☹ ☺ ☹

*ఈసారికి ఇంతే! మళ్ళీ వచ్చే సంచికలో మరికొన్ని!!*